# Government Degree College Chodavaram
## Anakapalli District
(Accredited by NAAC with B+ grade)

**NEWSLETTER** JULY-2024

# JOB MELA IN COLLABORATION WITH NIRMAAN

## 02-07-2024






A mega Job Mela was organized in association with NIRMAAN, a registered NGO to provide employment opportunities to the youth in the rural areas of Anakapalli District. 300 candidates have registered and 12 companies have participated in the Job Mela and job offer letters were issued to 117 candidates.



**జాబ్ మేళాలో 117 మంది ఎంపిక**

**చోడవరం, జయుజయహే :** చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్మాణ సంస్థ సౌజన్యంతో మెగా జాబ్ మేళా ను ప్రిన్సిపాల్ డాక్టర్ టి రాధాకృష్ణ ప్రారంభించారు. ఈ జాబ్ మేళ లో 12 కంపెనీలు పాల్గొన్నాయు. మొత్తం 256 మంది నిరుద్యోగులు తమ పేర్లు నమోదు చేసుకోగా వారిలో117 మందిని వివిధ కంపెనీల వారు ఎంపిక చేసినట్టు నిర్మాణ సంస్థ ప్లేస్మెంట్ మేనేజర్ సిహెచ్ శ్రీధర్ తెలియజేశారు. ఉద్యోగాల పొందిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ టి రాధాకృష్ణ , నిర్మాణ సంస్థ శ్రీధర్, కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ హెచ్ సుధీర్, హెచ్ఆర్ చేతుల మీదుగా వారికి ఎంపికైన వారికి సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.జాబ్ డ్రైవ్ సర్టిఫికెట్లు పొందిన విద్యార్థులను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాధాకృష్ణ మాట్లాడుతూ చిన్న ఉద్యోగం కూడా తప్పక చేసినప్పుడు వారి ఉన్నత స్థానానికి ఎదుగుతారని, చిన్న జాబ్ అయినా వదిలేయరాదని అన్నారు. ఉద్యోగాలు పొందిన విద్యార్థులను ఉద్దేశించి ప్లేస్మెంట్ మేనేజర్ శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేసారు. కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ హెచ్ సుదీర్ మాట్లాడుతూ ఇది నిర్మాణ సంస్థ వారి రెండవ జాబ్ మేళాలని తప్పకుండా విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జీవితంలో స్థిరపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. కిరణ్ కుమార్ సీనియర్ అద్యాపకురాలు ఐ వి వి సత్యవతి ,వెన్నెల అప్పలనాయుడు , అలాగే ఎన్ ఎస్ ఎస్ యూనిట్స్ ఒకటి రెండు మూడు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వి వి రత్న భారతి, డి మాల్యాద్రి, బిచ్చమ్మ, సీనియర్ అధ్యాపకులు పాల్గొన్నారు.



**డిగ్రీ కాలేజీ జాబ్ మేళాలో 117మంది ఎంపిక**

**(చోడవరం రూరల్-ఈరోజు, జూల్ 2)** చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్మాణ సంస్థ సౌజన్యంతో నిర్వహించిన మెగా జాబ్ మేళా లో 12 కంపెనీలు పాల్గొన్నాయు. మొత్తం 256 మంది నిరుద్యోగులు తమ పేర్లు నమోదు చేసుకోగా వారిలో117 మందిని వివిధ కంపెనీలు ఎంపిక చేసినట్టు నిర్మాణ సంస్థ ప్లేస్మెంట్ మేనేజర్ సిహెచ్ శ్రీధర్ తెలియజేశారు. ఉద్యోగాల పొందిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ టి రాధాకృష్ణ , నిర్మాణ సంస్థ శ్రీధర్ కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ హెచ్ సుధీర్ హెచ్ఆర్ లు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాధాకృష్ణ మాట్లాడుతూ, చిన్న ఉద్యోగం కూడా తప్పక చేసినప్పుడు వారి ఉన్నత స్థానానికి ఎదుగుతారని, చిన్న జాబ్ అయినా వదిలేయరాదని అన్నారు. ప్లేస్మెంట్ మేనేజర్ శ్రీధర్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేసారు. కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ హెచ్ సుదీర్ మాట్లాడుతూ, ఇది నిర్మాణ సంస్థ వారి 2వ జాబ్ మేళాలని తప్పకుండా విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జీవితంలో స్థిరపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. కిరణ్ కుమార్ సీనియర్ అద్యాపకురాలు ఐ వి వి సత్యవతి ,వెన్నెల అప్పలనాయుడు , అలాగే ఎన్ ఎస్ ఎస్ యూనిట్స్ ఒకటి రెండు మూడు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వి వి రత్న భారతి, డి మాల్యాద్రి, బిచ్చమ్మ, సీనియర్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# Government Degree College Chodavaram
## Anakapalli District

(Accredited by NAAC with B+ grade)

**NEWSLETTER** **JULY-2024**

## Celebration of Alluri Sitarama Raju Birthday

**04-07-2024**

The college celebrated Alluri Sita Rama Raju's birthday with enthusiasm and reverence.






4 కోట్ల మంది భారతీయుల విశ్వాసం Lokal App

**డిగ్రీ కళాశాలలో అల్లూరి జయంతి వేడుకలు**

చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో అల్లూరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి రాధాకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ మన్యం వీరుడు , విప్లవ జ్యోతి శ్రీ అల్లూరి సీతారామరాజు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, హెచ్ ఓ డి తదితరులు మాట్లాడారు.

## Distribution of cash prize to Hindi Students

**08-07-2024**

**Six students who achieved the highest marks in Hindi were awarded cash prizes by Principal Dr. T. Radha Krishna. These prizes were sponsored by Dr. S. Suryavathi, Lecturer in Hindi**




4 కోట్ల మంది భారతీయుల విశ్వాసం Lokal App

**హిందీ ప్రతిభ విద్యార్థులకు పురస్కారాలు**

చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం హిందీ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి డాక్టర్ డాక్టర్ ఎస్ సూర్యవతి ఆధ్వర్యంలో హిందీ భాషలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీ రాధాకృష్ణ , వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ అధ్యాపక బృందం ఆధ్వర్యంలో మిగతా విద్యార్థులు అందరిని కూడా సన్మానించారు.

# Government Degree College Chodavaram
# Anakapalli District

(Accredited by NAAC with B+ grade)

## NEWSLETTER JULY-2024

## Transgender awareness Talk

**17-07-2024**

G. Komala from Andhra University delivered a talk on gender sensitivity and bias against transgender individuals on July 17, 2024. She addressed the issues and challenges faced by the transgender community and discussed ways to eliminate bias against them. This talk was arranged by NSS units.



4 కోట్ల మంది భారతీయుల విశ్వాసం Lokal App

**ట్రాన్స్ జెండర్స్ పై అవగాహన**

చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మంగళవారం ట్రాన్స్ జెండర్స్ సమస్యలపై, వివక్షపూరితమైన అంశాల పైన, ఆంధ్ర విశ్వవిద్యాలయం అధ్యాపకురాలు జి కోమల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో వీరిపైన వివక్షత గురించి వివరిస్తూ. ప్రతి ఒక్కరు. ఇలాంటి వారి పట్ల ప్రేమ, అభిమానంతో కలిగి ఉండాలన్నారు. వీరు కూడా మనలాగే సాటి మనిషి అనే విషయాన్ని గుర్తుంచుకొని సహకరించాలన్నారు.

## Road Safety Awareness Rally

**18-07-2024**

The NSS Coordinators, along with E. Rajendra, the Mandal Legal Services Advisor, organized a road safety rally on July 18, 2024, from Govt Degree College to Kotturu Junction. The rally aimed to raise awareness about road safety among students in schools, colleges, and residents of Chodavaram. They emphasized the importance of wearing helmets while riding bikes and seat belts while driving cars.

**హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోండి**

**చోడవరం ప్రభ ప్రతినిధి**



రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు గురువారం చోడవరం పురవీధుల్లో హెల్మెట్ దారణపై ర్యాలీ నిర్వహించారు. చోడవరం మండల లీగల్ సర్వీసెస్ అధ్యక్షులు ఈ రాజేంద్ర బాబు ఆధ్వర్యంలో చోడవరం కోర్టు నుంచి డిగ్రీ కళాశాల వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో డిగ్రీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు న్యాయవాదులు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించడం వల్ల కలిగే లాభాలు గురించి, హెల్మెట్ ధరించకపోతే జరిగే నష్టం గురించి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డేవిడ్, ఎస్సై శేఖరం వివరించారు. కాబట్టి ద్విచక్ర వాహనం కలిగిన ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాగా ఈ ర్యాలీ జరుగుతున్న సమయంలో హెల్మెట్ ధరించి ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహన దారులకు న్యాయవాది డేవిడ్ మిఠాయిలు పంపిణీ చేసి అభినందనలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి జి కృష్ణవేణి, పానెల్ అడ్వకేట్ భూపతి రాజు, న్యాయవాదులు పాల్గొన్నారు.



- Faculty members of Chemistry Dr. P. Kiran Kumar, Dr. J. Laxmi Mangamma and Sri G. Venkatesh published a paper in peer reviewed journal (https://www.doi.org/10.58257/IJPREMS35588)
- Dr. P. Kiran Kumar and Dr. J. Laxmi Mangamma, faculty members of Chemistry and PG students published a paper in Scopus-indexed journal (https://jchr.org/index.php/JCHR/article/view/5529/3478)
- Dr. S. Mallibabu, Lecturer in English attended the 5 day residential training programme at EFLU, Hyderabad sponsored by APCCE

# Government Degree College Chodavaram
# Anakapalli District

(Accredited by NAAC with B+ grade)

## NEWSLETTER JULY-2024

## World Population Day

**11-07-2024**

The Department of Economics organized an awareness program for students on the importance, consequences, opportunities, and challenges of population on July 11, 2024. On the occasion of World Population Day, Dr. T. Radha Krishna, Lecturer in Economics, conducted a quiz and essay writing competition for students. Prizes were awarded to the winners of both events.

### ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం

**చోడవరం ప్రభ ప్రతినిధి**





వ ా న వి య ం శాస్త్రాలు, ఆర్థిక శాస్త్రం. ప్రభుత్వ డిగ్రీ కళాశాల చోడవరం లో మానవీయ శాస్త్రాలు , ఆర్థిక శాస్త్రం , జాతీయ సేవా పథకం వారి ఆధ్వర్యంలో హెచ్ ఓ డి డాక్టర్ రాధాకృష్ణ సమక్షంలో 'ప్రపంచ జనాభా దినోత్సవాన్ని' ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు పోటీలు నిర్వహించారు . ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీ రాధాకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ అధ్యాపక బృందం ఆధ్వర్యంలో పోటీలలో గెలుపొందిన విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి హెచ్ ఓ డి రాధాకృష్ణ మాట్లాడుతూ భారతదేశ జనాభా 142 కోట్లు ఆంధ్రప్రదేశ్ జనాభా ఐదు కోట్ల 75 లక్షలకు మించిపోయినదని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా జనాభా పెరుగుదల కొన్ని దేశాలలో అవసరమై ఉన్నదని, మరికొన్ని దేశాల్లో అవసరం లేని పరిస్థితులు ఉన్నాయని తెలియజేశారు. కామర్స్ హెచ్ ఓ డి మీ అప్పలనాయుడు మాట్లాడుతూ ఒకప్పుడు మన దేశంలో జనాభా నియంత్రణ ఉండేదని, స్త్రీ పురుష నిష్పత్తి కారణంగా మరల ఆ అవసరం ఉన్నదని తెలిపారు. సీనియర్ అధ్యాపకులు ఐ వి వి సత్యవతి మాట్లాడుతూ స్త్రీ జననాన్ని నియంత్రించడం వల్ల చైనాలో ఉన్న పరిస్థితులు మన దేశంలో రాకుండా చూసుకొని బాధ్యత యువత పైన ఉన్నదని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి పిచ్చమ్మ మాట్లాడుతూఈ జనాభా నియంత్రణలో భాగంగా స్త్రీ పురుషుల మధ్య వ్యత్యాసం పెరిగి అనర్థానికి దారి తీయవచ్చుని తెలియజేశారు . పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మొదటి బహుమతి పి రామకృష్ణ, రెండో బహుమతి గా ఎస్ వెంకట్రావు, పి అయ్యప్ప, మూడవ బహుమతి గా వై ధనలక్ష్మి ,జే ఉష, బహుమతులను ప్రధానం చేశారు.




4 కోట్ల మంది భారతీయుల విశ్వాసం — Lokal App

### డిగ్రీ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవం

చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో గురువారం హ్యూమానిటీస్ డిపార్ట్మెంట్, ఎకనామిక్స్ డిపార్ట్మెంట్, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించారు. హెచ్ ఓ డి డాక్టర్ రాధాకృష్ణ ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ ఓ డి రాధాకృష్ణ మాట్లాడుతూభారతదేశ జనాభా 142 కోట్లు ఆంధ్రప్రదేశ్ జనాభా ఐదు కోట్ల 75 లక్షలకు మించిపోయిందన్నారు.



Sri Potti Sriramulu

## Essay Writing on Sri Potti Sriramulu

**17-07-2024**

The NSS Units conducted an essay writing competition on July 17, 2024, focusing on Sri Potti Sriramulu and his role in the formation of Andhra Pradesh. Prizes were awarded to the winners.



4 కోట్ల మంది భారతీయుల విశ్వాసం — Lokal App

### పొట్టి శ్రీరాములు జీవిత చరిత్రపై వ్యాసరచన

అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణకు చేసిన కృషి, ఆయన జీవిత చరిత్రపై మంగళవారం చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అనకాపల్లికి చెందిన స్వచ్ఛంద సేవకుడు మూర్తి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమరజీవి స్వతంత్ర సమరంలోనూ ఆంధ్ర రాష్ట్ర అవతరనలోనూ చేసిన కృషిని వివరించి పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ కిరణ్ కుమార్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

# Government Degree College Chodavaram
# Anakapalli District
(Accredited by NAAC with B+ grade)

## NEWSLETTER JULY-2024

## Anti Drug Awareness Programme

27-07-2024

An anti-drug awareness program was organized by OBC Morcha at the college on July 27, 2024, to educate individuals, particularly the youth, about the dangers of drug consumption. The program aimed to promote healthy behaviors and encourage a drug-free lifestyle.

ఆంధ్రప్రభ

### మత్తులో యువత జీవితాలు నాశనం

చోడవరం, జూలై27 (ప్ర భన్యూస్) కొంతమంది యువత మత్తుకు బానిసై తమ జీవితాలు నాశనం చేసుకుంటున్నారని దీనిపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు ఏ ఆర్ జి శర్మ అన్నారు. శనివారం చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో మత్తు పదార్థాలు మాదక ద్రవ్యాలు అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఆర్జి శర్మ మాట్లాడుతూ.... కొంతమంది యువకులు, విద్యార్థులు తెలియక మత్తు పదార్థాలు తీసుకుంటున్నారని, అవి ఒకసారి తీసుకుంటే అలవాటుగా మారి జీవితాలు నాశనం చేసుకుంటారని అటువంటివారిని అందరూ గుర్తించి కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు. ఎక్కడ మత్తు పదార్థాలు అమ్మినా, ఎవరైనా తీసుకుంటున్నా పోలీసులకు తెలపాలని, యువతే దేశానికి వెన్నుముఖ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యదర్శి కర్రి రామకృష్ణ, కాలేజీ వైస్ ప్రిన్సిపల్ కిరణ్ కుమార్,



ఎన్ఎస్ఎస్ అధికారులు మాల్యాద్రి, పిచ్చమ్మ, అధ్యాపకులు సత్యవతి, బిజెపి నాయకులు బుద్దా అమర్నాథ్, చదరం సూర్యనారాయణ, దూది క్రాంతి కుమార్, పోతల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## International Tiger Day

29-07-2024

The Department of Zoology celebrated International Tiger Day on July 29, 2024, to raise awareness about tiger conservation and the protection of their habitats. A Quiz was organised

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పులుల సంరక్షణ దినోత్సవం



చోడవరం, జయజయహే : చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల జువాలజీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ పులుల సంరక్షణ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి రాధాకృష్ణ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కిరణ్ కుమార్ , వృక్షశాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ నారాయణ మూర్తి విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి జీవావరణ వ్యవస్థ యొక్క ప్రాముఖ్యత , సంరక్షణ గురించి వివరించారు. జంతు శాస్త్ర విభాగ అధిపతి బివివి సత్యవతి మాట్లాడుతూ అడవుల సంరక్షణ అటవీ ఉత్పత్తుల సంరక్షణ, అటవీ జంతువుల ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు తెలిపారు. అనంతరం జువాలజీ విభాగ అధ్యాపకులు డాక్టర్ వి రత్నభారతి, విద్యార్థులకు వన్యప్రాణుల సంరక్షణ పులుల సంరక్షణ అనే విషయాల గురించి గురించి క్విజ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు చురుకుగా పాల్గొని బహుమతులు పొందారు.